# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

జోనల్ సిబ్బంది శిక్షణ కళాశాల
కర్నూల్ తేదీ:18.10.2025

## <u>పత్రికా ప్రకటన</u>

ఏ. పియస్. ఆర్. టి. సి నందు అప్రెంటీస్షిప్ చేయుటకు ఆసక్తి కలిగి, ఈ క్రింద కనపరిచిన ట్రేడ్ల నందు I.T.I ఉత్తీర్ణులైన వారు 25. 10. 2025 నుండి 08.11.2025 వ తేదీ లోగా ఆన్ లైన్ వెబ్ సైట్ అడ్రస్ **www.apprenticeshipindia.gov.in** నందు దరఖాస్తు చేసుకోనవలసినదిగా తెలియచేయడమైనది. 08. 11. 2025 వ తేదీ తదుపరి తేదీలలో దరఖాస్తు చేసుకొన్న వారి దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలో పరిగణన లోకి తీసుకొనబడవు. అభ్యర్థులు క్రింద తెలిపిన సూచనలను చదివి వాటిని తప్పక పాటించవలసినదిగా కోరడమైనది.

1) **జిల్లాలు:- కర్నూల్, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్య సాయి, కడప, అన్నమయ్య జిల్లాల నందు వున్న I.T.I ల నుండి ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు.**

<u>ఖాళీల సంఖ్య</u> :-ట్రేడ్స్ మరియు జిల్లాల వారి ఖాళీల వివరములు :-

| ట్రేడ్/ జిల్లా | డీజిల్ మెకానిక్ | మోటార్ మెకానిక్ | ఎలక్ట్రీషియన్ | వెల్డర్ | పెయింటర్ | మెషనిస్ట్ | ఫిట్టర్ | డ్రాఫ్ట్స్ మెన్ సివిల్ | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| కర్నూల్ | 33 | 5 | 4 | 1 | 1 | 0 | 1 | 1 | 46 |
| నంద్యాల | 32 | 4 | 4 | 1 | 1 | 0 | 0 | 1 | 43 |
| అనంతపురము | 37 | 5 | 4 | 1 | 1 | 0 | 1 | 1 | 50 |
| శ్రీ సత్య సాయి | 25 | 3 | 3 | 1 | 1 | 0 | 0 | 1 | 34 |
| కడప | 37 | 7 | 5 | 1 | 1 | 5 | 3 | 1 | 60 |
| అన్నమయ్య | 33 | 4 | 4 | 1 | 1 | 0 | 0 | 1 | 44 |

2) నమోదు చేయు విధానము :- ITI ఉత్తీర్ణులైన అభ్యర్థులు వారి పూర్తి వివరములను ఆన్ లైన్ వెబ్ సైట్ అడ్రస్ www.apprenticeshipindia.gov.in నందు నమోదు చేసుకున్న తర్వాత వారు వెబ్ సైట్ నందు లాగిన్ అయ్యి వారు అప్రెంటీస్షిప్ చేయదలచుకున్న జిల్లా ను ఎంచుకొని పోర్టల్ ద్వారానే అప్లై చేయవలెను. జిల్లా మరియు ఎస్టాబ్లిష్మెంట్ వివరములు ఈ క్రింద కనపరచబడినది.

| SL.NO | DISTRICT | Name of the Establishment |
|---|---|---|
| 1 | KURNOOL | APSRTC KURNOOL |
| 2 | NANDYAL | APSRTC NANDYAL |
| 3 | ANANTAPUR | APSRTC ANANTAPUR |
| 4 | SRI SATHYA SAI | APSRTC SRI SATHYA SAI |
| 5 | KADAPA | APSRTC KADAPA |
| 6 | ANNAMAYYA | APSRTC ANNAMAYYA |

3) రుసుము :- ఏ. పి. యస్. ఆర్. టీ. సి. నందు అప్రెంటిస్ కొరకు ఆన్ లైన్ నందు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్ మరియు ఒక సెట్ జిరాక్స్ కాపిలతో వెరిఫికేషన్ కొరకు జోనల్ సిబ్బంది శిక్షణ కళాశాల, ఏ. పి. యస్. ఆర్. టీ. సి., బళ్లారి చౌరస్తా, కర్నూల్ నందు హాజరు కావలసియుండును. వెరిఫికేషన్ కు హాజరు అయ్యే అభ్యర్థులు రూ. 118/- (Rs.100+18 GST) రుసుము చెల్లించవలెను. వెరిఫికేషన్ జరుగు తేదీ దినపత్రిక ల ద్వారా తెలియజేయబడును.

సర్టిఫికేట్ వెరిఫికేషన్ కు హాజరైనప్పుడు అభ్యర్థులు క్రింద తెలిపిన విధంగా తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్ తో పాటు ఒక జత నకలు తీసుకు రావలెను.

i) ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థి యొక్క ప్రొఫైల్

ii) www.apprenticeshipindia.gov.in పోర్టల్ నందు Apprenticeship Registration Number (ARN).

Contd..2

iii) SSC Marks list.

iv) ITI Marks (Consolldated Marks Memo)

v) NTC/ NCVT Certificate ( తప్పని సరి)

vi) కుల ధృవీకరణ పత్రము - SC/ST /BC (పర్మనెంట్ సర్టిఫికేట్ లేనియెడల ఆరు నెలల లోపు జారీ చేయబడిన తాత్కాలిక కుల ధృవీకరణ పత్రము

vii) వికలాంగులైనచో ధృవీకరణ పత్రము

viii) మాజీ సైనికోద్యోగుల పిల్లలైనచో ధృవీకరణ పత్రము

ix) NCC మరియు Sports ఉన్నచో సంబందిత ధృవీకరణ పత్రములు మరియు

x) ఆధార్ కార్డు

ముఖ్య గమనిక :1) ఆన్ లైన్ నందు 08.11.2025 వ తేదీ లోగా ధరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు మాత్రమే వెరిఫికేషన్ కొరకు హాజరు కావలెను. ఆన్ లైన్లో సమర్పించిన దరఖాస్తులు మాత్రమే స్వీకరించబడును. వేరే ఏ మాధ్యము ద్వారా సమర్పించినను స్వీకరించబడవు.

2) ఆన్ లైన్ దరఖాస్తు నందు ఆధార్ కార్డు ను తప్పనిసరిగా నమోదు చేయవలెను (E-KYC) మరియు ఆధార్ కార్డు లో వున్న వివరములు SSC సర్టిఫికేట్స్ లో ఉన్నటువంటి వివరములతో సరిపోవలెను.

3) పోర్టల్ నందు అప్రెంటీస్షిప్ కొరకు అప్లై చేయునపుడు ఏమైనా సందేహములు వున్న ఎడల మీరు మీ సమీప Govt. I.T.I కాలేజీ నందు సంప్రదించవచ్చును.

4) ఏదైనా సందేహము వున్న ఎడల phone no :08518-257025, లకు ఆఫీస్ సమయములో మాత్రమే అనగా ఉ: 10. 30 గంటల నుండి సా: 05. 00 గంటల వరకు సంప్రదించవలసినదిగా కోరడమైనది .

5) ఈ ప్రకటన మీకు దగ్గరలోని డిపో మేనేజర్ వారి కార్యాలయం నోటీసు బోర్డు నందు కూడా చూడవచ్చు.

6) ఈ ప్రకటన APSRTC website www.apsrtc.ap.gov.in నందు కూడా చూడవచ్చు

ప్రిన్సిపాల్

యస్. నజీర్ అహ్మద్ 18/10/25

(ఎస్. నజీర్ అహ్మద్ )

జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల

ఏ.పి .యస్ ఆర్ టి . సి కర్నూలు

దినపత్రిక :1. విలేఖరి- సాక్షి , ఈనాడు , ఆంధ్రజ్యోతి :కర్నూలు, నంద్యాల , అనంతపురము, శ్రీ సత్య సాయి, కడప మరియు అన్నమయ్య జిల్లాల వారికి తమ దినపత్రిక నందు ప్రకటించవలసినదిగా కోరడమైనది.

2) కర్నూలు, నంద్యాల , అనంతపురము, శ్రీ సత్య సాయి, కడప మరియు అన్నమయ్య జిల్లాల APSRTC డిపో మేనేజర్లు మరియు ఇతర అధికారులు అందరికి -నోటీసు బోర్డునందు ప్రదర్శించవలసినదిగా కోరడమైనది.

3)AAA/Advisors(ITI APP)/KRNL/DHN/KDP/ANM/ATP/SSS జిల్లాల వారికి తమ ఏరియా దినపత్రిక నందు ప్రకటించవలసినదిగా కోరడమైనది.